వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 09 డిసెంబర్ 2022

ముఖ్యమంత్రి పర్యటనకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే

కమలాపురం, డిసెంబరు 8, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా శుక్రవారం కమలాపురం నియోజకవర్గంలో జరగబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలకు రాష్ట్ర సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రానున్నారన్నారని ఎమ్మెల్యే పి.రవీంద్ర నాథ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభకు కమలాపురం పట్టణంలో సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో సభ ఏర్పాట్లకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నియోజకవర్గం సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫైన్ ఆర్ట్స్‌లో సత్తా చాటిన ట్రిపుల్ఐటీ విద్యార్థులు

వేంపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త :

ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్.కె. వ్యాలీ ట్రిపుల్ఐటీ విద్యార్థులు ఫైన్ ఆర్ట్స్ విభాగంలో సత్తా చాటినట్లు ట్రిపుల్ఐటీ డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి తెలిపారు. యువజనోత్సవాల్లో భాగంగా వివిధ పోటీలను కడపలో నిర్వహించారు. కూచిపూడి విభాగంలో విద్యార్థిని గ్రీష్మిత, జానపద నృత్యంలో వర్షిత, యశ్వీత, లహరి, తన్విశ్రీ, దేవిశాలిని, రమ్యశ్రీ, నవ్యశ్రీ, ప్రణవి, భానుప్రియ, రోహిణి, చిత్రలేఖనం పోటీలోల పూజిత, చందన, మిమిక్రీలో మహబూబ్‌బాషా, హార్మోనిలో గణేష్ ఓన్ ఆక్ట్ ప్లే విభాగాల్లో లోకేష్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, అనీల్‌కుమార్, అరుణ్‌కుమార్, దివ్యశ్రీ, నిఖిత, లావణ్యం, హిమబిందు, లవన్‌కుమార్‌లు ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే జానపద గీతాల్లో అంజనికుమార్, హుమని లాలస, మౌనిష, కీర్తన, జీవన, మురళీమోహన్, మన్నార్, గోవర్ధన్, శివనాయక్, పుష్ప, సంధ్యలు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రతిభ కనపరచడం పట్ల డైరెక్టరు సంధ్యారాణితో పాటు గాత్ర సంగీత శిక్షకులు జ్యోతీశ్వర్, రామకృష్ణ, కూచిపూడి నాట్యాచార్యులు మోహిద్దిన్ ఖాన్, సాయి పావని మృదంగం అధ్యాపకుడు సాయికృష్ణ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దర్గాలో ప్రార్థనలు

చాదర్ సమర్పించిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, కలెక్టర్ విజయ్ రామరాజు

కడప, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

అన్నీ మతాలను కలిపే ఆధ్యాత్మిక క్షేత్రమే అమీన్ పీర్ దర్గా అని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నామని ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కలెక్టర్ విజయ్ రామరాజు సంయుక్తంగా అన్నారు. అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి పెద్ద దర్గాలోని ప్రధాన గురువులైన హజరత్ పీరుల్లా మాలిక్ మజార్‌కు వారు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా దర్గా పెద్దలు, మౌలాలు ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, కలెక్టర్ వి.విజయ్ రామరాజులకు సంప్రదాయబద్ధంగా దిశా పోలీస్ స్టేషన్ వద్ద కాషాయ(షేరా) తలపాగాను చుట్టి స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వం తరపున వారిరువురు అక్కడి నుంచి సాంప్రదాయ పద్ధతిలో పూలచాదర్‌ను తలపై ఉంచుకుని కాలినడకన పెద్ద దర్గా చేరుకుని సూఫీ సర్మస్త్ సాని చిల్ల కష్ హజ్రత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరీఫుల్లా మహమ్మద్ మహమ్మదుల్ హుస్సేని చిష్టి ఉల్ ఖాదరి మజరె షరీఫ్ వద్ద దర్గాకు సమర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన అమీన్ పీర్ దర్గా మన జిల్లాలో ఉండటం మనందరికీ గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ దేశంలో నే ప్రసిద్ధిగాంచిన అమీన్ పీర్ దర్గా వేడుకల్లో పాల్గొని ప్రభుత్వం తరపున చాదర్ సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. ఈ దర్గా ఉత్సవాల్లో అన్ని మతాలవారు పాల్గొని మతసామరస్యకు ప్రతీకగా నిలుస్తున్నారన్నారు. అమీన్‌పీర్ దర్గాలోని హజరత్ సూఫీ సరమస్త్‌సాని చల్లాకష్ ఖ్వాజా సయ్యద్‌షా ఆరీఫుల్లా మొహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిష్టిపుల్ ఖాద్రి సాహెబ్ ఉరుసు ఉత్సవాలు,వాయిద్యాలు, ఫకీర్?ల విన్యాసాల మధ్య ఘనంగా జరుగుతున్నాయి. దర్గాను విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకుంటున్నారు. అంతకుముందు అమీన్ పీర్ దర్గా పీఠదిపతులైన హజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరీఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేని చిష్టి ఉల్ ఖాదరి అధ్వర్యంలో సాయంత్రం 6:30 గంటలకు ఆసారే షరీఫ్ మహమ్మద్ ప్రవక్త (ఆర్.ఏ), హజరత్ అలీ వంటి ప్రముఖుల ఆనవాళ్ళు ఆసార్‌లొ ప్రదర్శించారు.దీన్ని భక్తులందరూ భక్తిశ్రద్ధలతో సందర్శించారు. రాత్రి గం10.00లకు గొప్ప ఖవ్వాలీ రేస్ అనీస్ సాబ్రి చే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్,శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి, నగర కార్పొరేటర్లు,అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి జనాబ్ ఆరిఫ్ ఉల్లా హుసేని, దర్గా కమిటీ సభ్యులు, నిర్వాహకులు, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, అమ్మద్ బాషా, తదితరులు పాల్గొని ప్రార్థనలు చేశారు.

జగనన్న స్వచ్ఛ సంకల్పం పక్కాగా అమలు కావాలి

ఉపాధికూలీల సంఖ్య పెంచండి

-అధికారులను ఆదేశించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోనశశిధర్

రాయచోటి.డిసెంబర్ 08 ప్రభాతవార్త

గ్రామ కంఠ సర్వేను వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోనశశిధర్ అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్‌లతో జగనన్న పల్లెవెలుగు, జగనన్న స్వచ్ఛ సంకల్పం, వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా గ్రామ కంఠ భూములు సర్వే, ఉపాధి హామీ, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి తదితర అంశాలపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోనశశిధర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్, పంచాయతీరాజ్ ఎస్ఈ సురేష్‌కుమార్, డిపివో ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కోనశశిధర్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో శానిటేషన్ మీద కూడా ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ గ్రామాలను తీర్చిదిద్దాలని సూచించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం పక్కాగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టి కూలీల సంఖ్యను మరింత పెంచి లక్ష్యాన్ని వంద శాతం సాధించాలన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో భాగంగా గ్రామకంఠ రీసర్వేను పక్కాగా నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. అత్యంత ప్రాధాన్యత క్రమంలో ప్రభు త్వం నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణాలలో స్టేజీల వారిగా ప్రతివారం తప్పనిసరిగా ప్రగతి

రిసర్వే పూర్తయిన గ్రామాల్లో భూ హక్కు పత్రాలు పంపిణీకి చర్యలు తీసుకోండి

-అధికారులను ఆదేశించిన సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్

రాయచోటి.డిసెంబర్ 08 ప్రభాతవార్త

రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూ హకు 3 పత్రాలు పంపిణీకి చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుంచి సంబందిత శాఖల కార్యదర్శులతో కలసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కార్యాచరణ, అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ గిరీషాపిఎస్, డిఆర్ఓ సత్య నారాయణ, భూములు సర్వే విభాగం సహాయ సంచాలకులు జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ వారాల తరబడి వాయిదాల వేయకుండా మిగిలిన రీసర్వే పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రీసర్వే చేస్తున్నప్పుడు ఉత్పన్నమైన సమస్యలను అత్యంత ప్రణాళికా బద్ధంగా పరిష్కరించుకుంటూ ముందకు వెళ్లాలని, ప్రజలను పూర్తి స్థాయిలో సంతృప్తి పరిచేలా వారి భూ సమస్యలకు పూర్తి స్థాయి పరిష్కారాలు చూపేలా రీసర్వే ఉండాలన్నారు. రీసర్వే అనంతరం కొలతరాళ్లు పని పూర్తి చేయాలన్నారు. సమగ్ర సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ హక్కుదారులకు జగనన్న భూహక్కు భూ రక్ష పత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని, మరో వారంలో 22 వేల పత్రాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, 9-2 నోటీసులు, 22-ఏ లేయర్ చాలా గ్రామాల్లో త్వరగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యూ రిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ కొన్ని గ్రామాల్లో పికప్ చేయాలన్నారు.

రైతుసేవకు భూ హక్కు చట్టం

శాశ్వత భూహక్కు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల, వైస్ ఎంపిపి ధ్వజారెడ్డిలు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త

రాష్ట్రంలోని రైతుల సేవకు భూ హక్కు చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టినట్లు రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక మండలంలోని గంగరాజుపురం వద్ద శాశ్వత భూ హక్కు చట్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క రైతుకు సులువైన విధానం వారసత్వ హక్కుగా భూ హక్కు చట్టాన్ని ఏర్పాటు చేశారని తద్వారా ప్రతిఒక్కరికి అందుబాటులో ఉండేవిధంగా ఈ కార్యక్రమం అందరికి ఉపయోగపడుతుందని ప్రతిఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, తహశిల్దారు రామ్మోహన్, వైసిపి నాయకులు దొంతిరెడ్డి సుబ్బమ్మ, దొంతిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, రాజారెడ్డి, నరసింహారెడ్డితో పాటు గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం రైతులకు భూహక్కు చట్టం పత్రాలను అందజేశారు.

సైబర్ క్రైంకు పాల్పడిన నేరగాళ్ల బ్యాంక్ ఖాతాలు జప్తు

అధికారులను అభినందించిన ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, డిసెంబరు 8, ప్రభాతవార్త:

సైబర్ నేరాల ద్వారా ఆర్జించిన అక్రమ సొమ్మును విదేశాల్లో క్రిప్టో కరెన్సీ రూపంలో మళ్లించి పెట్టుబడులు పెట్టిన నేరగాళ్ల ఖాతాల్లోని రూ.27 కోట్ల బ్యాంకు ఖాతాలను ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. రాష్ట్రంలోనే తొలి సారిగా ఒక సైబర్ నేరానికి సంబంధించి బ్యాంకు ఖాతాలను జప్తు చేయడం ఇదే మొదటి సారన్నారు. ఇంట్లోనే ఉంటూ సులువుగా డబ్బులు సంపాదించండి అంటూ ఆర్‌సీసీ మేకింగ్ మనీ యాప్ పేరిట సెల్ ఫోన్‌లకు బల్క్ ఎస్ఎంఎస్‌ల ద్వారా లింకులు ఎరగా చూపి క్లిక్ చేసి అమాయక ప్రజలనుపెట్టుబడి పెడితే కమీషన్ ద్వారా అధిక మొత్తంలో ఆదాయం పొందవచ్చని ఊరిస్తారు. బాధితుడు రిజిస్టర్ అయి యాప్ ఓపెన్ చేసి ట్రేడింగ్ టాస్క్ పూర్తయిన తరువాత యాప్ పని చేయకుండా పోతుందని తద్వారా పెట్టిన మొత్తం నష్టపోతారన్నారు. ఇలా బాధితులను మోసం చేసి డబ్బులు కాజేసే ముఠా ఖాతాను సీజ్ చేయడం అభినందనీయమన్నారు. ఈ కేసుకు సంబంధించి ఫ్రీజ్ చేసిన బ్యాంకు ఖాతాలోని రూ. 27 కోట్లను ఈడీ జప్తు చేసినట్లు ఎస్పీ తెలిపారు. కేసులో కీలక పాత్ర పోషించిన అప్పటి కడప వన్‌టౌన్ సీఐ టీవీ సత్యనారాయణ, సైబర్ క్రైం అండ్ ఫైనాన్సియల్ ఫ్రాడ్ సెల్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

అంబేద్కర్ విగ్రహం తొలగింపు అధికార పార్టీ కుట్ర

-మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ధ్వజం

రాయచోటి.డిసెంబర్ 08 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం కోర్టు సమీపంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని అధికార పార్టీ నాయకులు కుట్రతో రాత్రికి రాత్రి తొలగించడంపై రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం అంబేదర్కర్ విగ్రహం తొలగించిన ప్రాంతంలో ప్రజా సంఘాలు చేపట్టిన నిరాహార దీక్ష కార్యక్రమంలో ఆయన సంఘీభావం తెలిపి ప్రసంగించారు. అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగ రూపశిల్పి ప్రజల హక్కులను ప్రశ్నించే హక్కులను కల్పించిన అంబేద్కర్ విగ్రహం తొలగించడం బాధాకరమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల సుముదాయం సమీపంలో ఏడు సంవత్సరాలుగా ఉన్న అంబేద్కర్ ప్లెక్సీ బోర్డు స్థానంలో ప్రజా సంఘాలు ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహం రాత్రికి రాత్రి తొలగించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అధికార యంత్రాంగం అధికార పార్టీ ఒత్తిడితో తొలగించినట్లు తాను భావిస్తున్నట్లు రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రజా సంఘాల పిలుపుమేరకు కలెక్టర్ చర్యలు తీసుకుని ఆందోళన విరమింపచేసి ఆ స్థానంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పిఎస్ రామాంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఇక్కడే ఏర్పాటు చేసా ్తమన్నారు. ప్రభుత్వం సహకరించకపోతే అన్ని రకాల ప్రజా సంఘాలతో ఆందోళన ఉధృత ం చేస్తామన్నారు. సమావేశంలో లాయర్ ఈశ్వర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. నిరాహార దీక్షలో భారీగా ప్రజలు పాల్గొన్నారు.

భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఆర్డీవో కోదండరామిరెడ్డి

ఓబులవారిపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త:

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజంపేట ఆర్డీవో కోదండరామిరెడ్డి అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు వాగులు, వంకలు లోతట్టు ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారుల ద్వారా ఈ సమాచారాన్ని ప్రజలకు తెలపాలన్నారు. 9, 10, 11 తేదీల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడం వల్ల జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని రెవెన్యూ అధికారులు ఆయా మండల పరిధిలోని ప్రజానీకానికి భారీ వర్షం గురించి వివరించి చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెన్నై లో అల్పపీడనంతో తుఫాను మారి కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో మన నియోజకవర్గంలో కూడా వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉందన్నారు. సమాచారాన్ని ఆయా గ్రామ పరిధిలో ప్రజలకు తెలియజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

సీఎం సమక్షంలో జీవి.శ్రీనాధరెడ్డి పార్టీలో చేరిక

కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

పీలేరు, డిసెంబరు 8 ప్రభాతవార్తః

మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనా ధరెడ్డి వైసీపీ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడైన శ్రీనాధరెడ్డి తన కు మారుడు రాకేష్‌రెడ్డితో కలిసి ఆయన అనుచర వర్గంతో రాజంపేట ఎం.పి. మిథున్‌రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సారధ్యంలో గురువారం సీఎం క్యాంపు కార్యాలయం విజయవాడలో సీఎం జగ న్మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జీవి. శ్రీనాధరెడ్డికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. వారిని ఉద్దేశించి సీఎం మాట్లాడుతూ మన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోయి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఆయనతో పాటు రాకేష్‌రెడ్డి, కష్ణారెడ్డి, ఉమాకాంత్‌రెడ్డి, బాలంనరేంద్రరెడ్డి,తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో జీవి.శ్రీనాధరెడ్డి వెంట కోటపల్లె కష్ణారెడ్డి, ఉమాకాంత్‌రెడ్డి, స్తాంపుల నరసింహారెడ్డి, నరేష్‌రెడ్డి, బాలం నరేంద్రరెడ్డి, వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీలకు పెద్ద పీట

ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా

కడప కార్పొరేషన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సి, ఎస్టీ, బిసి,మైనారిటీలకు పెద్ద పీఠ వేసి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. గురువారం నగరంలోని 39 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ శ్రీమతి షేక్. షాబాన, డివిజన్ ఇంచార్జ్ షేక్. కమాల్ బాషా ఆధ్వర్యంలో అక్కాయపల్లి సచివాలయం- 2 పరిధిలోని మోచంపేట,మాసీమ బాబు వీధి, చిలకలబావి వీధులలో ని పలు ప్రాంతాలలో పర్యటన. 68 వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్య మంత్రితో పాటు నగర 39వ డివిజన్ కార్పొరేటర్ షేక్. షాబాన, డివిజన్ ఇంచార్జ్ షేక్. కమాల్ బాషా, వైకాపా నాయకులు మాసీమ బాబు, నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, ఎస్ఆర్ఐ తోట కృష్ణ, పసుపులేటి మనోహర్, దాసరి శివ, మార్కెట్ యార్డు డైరెక్టర్ బంగారు నాగయ్య, నాయకురాళు ల్లి.వి. సుబ్బమ్మ, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, నగర కార్పొ రేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలం టీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశువులను అపహరించి

అడవి మాంసం అంటూ అమ్మకాలు

పశువులను పోగొట్టుకున్న బాధితులు, జంతు కళేబరాల గుర్తింపు, స్వాధీనం చేసుకున్న బైక్ నంబర్

రామాపురం.డిసెంబర్ 08 ప్రభాతవార్త

పశువులు మాంసంను దుప్పి, కణితి మాంసం అంటూ కొందరు పట్టణాలకు తరలించి అమ్ముతున్నట్లు రామాపురం పోలీస్‌లకు పిర్యాదుచేశారు. పిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి... అడవికి సమీపంలో ఉన్న గ్రామాల్లో నుంచి మేత కోసం చుట్టుపక్కల పల్లెల నుంచి పశువులను అడవి ప్రాంతానికి తోలుతారు. కొందరు వ్యక్తులు ఇదే అదునుగా చూసుకొని బర్రెలను, ఆవు లను అపహరించి వాటిని సంహరించి అడవి మాంసం అం టూ పట్టణాలకు గ్రామాలలో కొంతమంది వ్యక్తులు అమ్ము తున్నారని పేర్కొన్నారు. వివరాలలోకి వెళ్లితే రామాపురం మండలం గువ్వల చెరువు హరిజనవాడకు చెందిన పశువుల యజమానులు ఆరోపిస్తున్నారు. కొందరు వ్యక్తులు అడవి దగ్గరగా ఉన్న పోలాన్ని గుత్తకు తీసుకుని అక్కడే ఉం టున్నారని, గువ్వల చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజ లు ప్రతి రోజు ఆవులను గేదెలను, మేకలను అడవికి తోలు తూ ఉంటారు. ఇదే అదనుగా చూసుకుని కొంతమంది యువకులు వాటిని చంపి ఆ మాంసాన్ని గువ్వల చెరువు, కడప, రాయచోటి పట్టణాలకు అడవి మాంసమని విక్ర యిస్తున్నట్లు బాధితులు తెలిపారు. గువ్వల చెరవు హరి జనవాడకు చెందిన వండాడి నర్సింహులు, ఓబులేసు, పుల్ల య్య, గంగలమ్మ, చెంగయ్య, మరో ఐదు మంది తలసి తమ పశువులు ఎందుకు కనిపించకుండా పోతున్నాయని అడవి ప్రాంతం వైపు వెతికారు. అడవి ఆనుకుని ఉన్న పొద ల్లో బర్రెలను చంపి వాటి తలకాయలు వాటి కాళ్లు, కలేబ రాలను వదిలేసి అక్కడే ఖాళీ మందుబాటిళ్లు, నీటి ప్యాకెట్ లు, మోటర్ బైక్‌ను కూడా గుర్తించామని బాధితులు వాపోతున్నారు. కొంత మంది వ్యక్తులపై అనుమానం ఉందని రామాపురం పోలీస్‌లకు రెండు రోజుల క్రితం గ్రామస్తులు

ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి

వేంపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త :

జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని పాడాఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. గురువారం వేంపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకటేశులుతో కలిసి ఆయన గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఓఎస్డీ మాట్లాడుతూ లబ్ధిదారులకు అవసర

పశువులను అపహరించి అడవి మాంసం అంటూ అమ్మకాలు

(మొదటి పేజీ తరువాయి)

క్రితం గువ్వల చెరువు కడ ప పట్టణాల్లో కూడా మాంసాన్ని విక్రయించినట్లు పశువులు యజమానులు తెలిపారు. ఇటీవల కొంతమంది వ్యక్తులు రెం డు రోజుల పాటు వాటిని చంపి వాటి మాంసాన్ని మేగం, కణతి, మాంసమని ప్రజ లను నమి మ్మంచి అమ్మినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయాన్ని రామాపురం పోలీస్‌లకు పిర్యాదు చసి అక్కడున్న మోటర్ బైక్‌ను వారికి అప్పజెప్పి నట్లు బాధితులు తెలిపారు. సంబందిత అధికారులు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరు తున్నారు. ఈ విషయంపై ఎస్ఐ కొండా రెడ్డిని అడగగా కొంతమంది పశువులు యజమానులు తమ పశువులను అడవి ప్రాంతంలో చంపి కొందరు మాంసాన్ని అమ్ముతున్నారని పిర్యాదు చేసినట్లు అక్కడున్న బైక్‌ను తమ స్వాదీనంలో ఉంచినట్లు తెలిపారు. ఈ విషయన్నా విచారించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

భవితా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ప్రొద్దుటూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు మండలం హౌసింగ్ బోర్డు కాలనీ లోని భవిత కేంద్రంలో గురువారం అంతర్జాతీయ దివాంగుల దినోత్సవం, మెడి కల్ అసెస్మెంట్ క్యాంపును ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమగ్ర శిక్షా ఏపీసి అంబ వరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 51 మండలాలలో ఇలాంటి ప్రత్యేక విద్యను అందిస్తామని భవిత కేంద్రాల్లో దివ్యాంగులకు అవసరమైన సేవలు అందిస్తూ వారికి అలవెన్స్‌లు కూడా అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సేవల ను సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ అసైన్మెంట్ క్యాంపుల ద్వారా దివ్యాంగు లకు ఎటువంటి ఆటంకం లేకుండా జీవించేందుకు ఉపకరణాలు అందిస్తామని తల్లిదండ్రులు వారి యొక్క పిల్లల్లోని సామర్థ్యాన్ని గుర్తించాలని పేర్కొన్నారు దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టంగా భావించి వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన దాతలు దివ్యాంగుల తల్లిదండ్రులకు భవిత కేంద్రం అధికారి సంగీత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఆదరణ స్వచ్ఛంద సేవ సంస్థ దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గోపారం ఉపసర్పంచ్ బీరం రాఘవేంద్ర రెడ్డి భోజన సదుపాయం కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గద్దె మోహ ఎంపిటిసి వసుంధర దాతలు సివి సుమన్ సివి బన్నీ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బైసాని సత్యనారాయణ డాక్టర్ మోపూరు రామచంద్రారెడ్డి డాక్టర్ శ్రీలేఖ డాక్టర్ దేవి భారతి తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, డిసెంబర్ 8

ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూ మి పూజ చేశారు గురువారం ఉదయం మండల పరిధిలోని కామనూరు గ్రామం లో నాడు నేడు పథకం కింద పాఠశాల అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు పాఠశాలలో అదనంగా 8 తరగతి గదులు నిర్మిస్తున్నామని ప్రహరీ గోడ పాఠశాల కు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు రా ష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరక్షరాస్యతను నిర్మూలించే నేప థ్యంలో విద్యను ప్రోత్సహిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు అందులో భాగంగా పిల్లలను బడికి పంపించేందుకు అమ్మఒడి ద్వారా 15వేలు, జగనన్న విద్యా జీవన ద్వారా ఫీజు రియంబర్స్మెంట్ జగనన్న వసతి దీవన ద్వారా 20వేలు , జగనన్న విద్యా కానుక ద్వారా విద్యార్థులకు కావలసిన పుస్తకాలు బ్యాగు బెల్టు సాక్షులు బూట్లు తదితర వస్తువులు కలసిన కిట్టును అందజేస్తున్నామన్నారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు డ్రైవర్ కొట్టాలలో సిసి రోడ్డు నిర్మాణం 17వ వార్డు గౌరమ్మ కట్ట వీధిలో సిసి రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు తో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వై జయంతి చింతకుంట సరిత వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు వైసిపి నాయకులు పంగా సురేష్ బాబు చింతకుంట జయ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సంపాదనే లక్ష్యంగా టీటీడీ దేవస్థానం నిర్వహణ

- జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా

కమలాపురం, డిసెంబరు 8,

ప్రభాతవార్త:

తెదేపా కార్యాలయంలో టీడీపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విల ేకరుల సమావేశంలో జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా మాట్లాడుతూ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానాన్ని వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వారి కుటుంబీకులను తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ నియమించుకొని అక్రమ సంపాదనే లక్ష్యంగా దేవ స్థానాన్ని ఎనిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులు తిరుమలకు వెళ్లి దర్శనం చేసుకోవాలంటే రూ.300 నుంచి రూ.500 సాధారణ టికెట్లు తీసుకొని దేవుని దర్శించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లలో బీసీలకు ఏం చేశావని జయహో బీసీ కార్యక్ర మం నిర్వహించారని ప్రశ్నించారు. బీసీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లేష్, జిల్లా బీసీ ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, మండల బీసీ నాయకులు గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

సహకార గృహ నిర్మాణ సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక

రాయచోటి టౌన్.డిసెంబర్ 08

ప్రభాతవార్త

రాయచోటి తాలూకా ఎన్జీవోల సహ కార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడుగా ఎం.మధుసూధన్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి వెంకటేశ్వర రెడ్డి జయచంద్రల మధ్య పోటీ జరిగింది. ఉపాధ్యక్షుడిగా జయచంద్ర గెలు పొందినట్లు ఎన్నికల అధికారి కెవి వరప్రసాద్ నాయుడు తెలిపారు. మిగిలిన కార్యవర్గం ఏడు స్థానాలు ఏకగ్రీవమయ్యాయని ఎన్నికల అధికారి తెలిపారు. గెలు పొందిన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి గురుప్రసాద్‌లు ఘనంగా సన్మానించారు.

లీగల్ లిటరసీ క్లబ్‌ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జీ

కడప లీగల్, డిసెంబరు 8,

ప్రభాతవార్త:

నగరంలోని ఏడురోడ్ల కూడలిలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో గురువారం నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ పదార్థాల చట్టం, 1985 అనే అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి ఎస్.కవిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ఆవరణలో ఉన్న లీగల్ లిటరసీ క్లబ్‌ను తనిఖీ చేశారు. క్లబ్‌లో ఉన్న న్యాయ సంబంధమైన పుస్తకాలను విద్యార్థినిలు విరామ సమయంలో చదివి న్యాయ సంబంధ విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సూర్యారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.నీలవేణి, హేమలత, ప్యానల్ న్యాయవాది చంద్రకాంతమ్మ, లెక్చరర్లు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

శ్రీ భైరవేశ్వర స్వామి వార్షికోత్సవ ఉత్సవాల్లో టిడిపి కార్యదర్శి పర్వీన్ తాజ్

పెద్దతిప్పసముద్రం, డిసెంబర్ 8

ప్రభాతవార్త :

శ్రీ భైరవేశ్వర స్వామి రెండవ వార్షి కోత్సవం ఉత్సవాల సందర్భంగా బార్డర్ లోని కర్ణాటక రాష్ట్రంలోని బాలెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ భైరవేశ్వర స్వామి ఆలయ చైర్మన్. తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ బి.వి. రెడ్డి ఆధ్వర్యం లో జరుగుతున్న వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వా హక కార్యదర్శి పర్వీన్ తాజ్ హాజరయ్యారు. ఆలయ చైర్మన్ బి.వి రెడ్డి దంపతులు. టిడిపి నాయకులు కలిసి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజకు టిడిపి నాయకులే కాక స్థానికుల తోపాటు వివిధ గ్రామాల వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొని శ్రీ భైరవేశ్వర స్వామినిదర్శించుకున్నారు. అనంతరం రాష్ట్ర తెదేపా కార్యనిర్ధక కార్యదర్శి పర్వీన్ తాజ్ ను పూలమాలలు వేసి తుషాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు. నూర్ అహ్మద్, పట్టా చంద్రమోహన్ రెడ్డి. స్వాతి రెడ్డి. టీచర్ బయ్యారెడ్డి. హెడ్మాస్టర్ మంజునా థరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాహితీ చంద్రుడు శశిశ్రీ

బద్వేలు, డిసెంబరు 08 ప్రభాతవార్త :

కడప జిల్లా ఆధునిక సాహితీ కవి చంద్రుడు శశిశ్రీ (ఎస్.బి.రహమతుల్లా) అని ప్రముఖ సాహితీ వేత్త, భారత రాష్ట్రపతి అ వార్డు గ్రహీత విద్వాన్ డా॥ గానుగపెట హ నుమంతరావు నివాళులర్పించారు. కడపకు చెందిన స్వర్గీయ శశిశ్రీ జయంతి సం దర్భంగా గురువారం స్థానిక కవయిత్రి మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు. తొలుత శశిశ్రీ ఆత్మ శాంతికి మౌనం పాటిం చారు. అనంతరం సభాధ్యక్షులు హనుమంతరావు మాట్లాడుతూ సిద్దవటం వాసి శశిశ్రీ కడపకు చేరుకొని కవిగా, కథా రచయితగా, పాత్రికేయులుగా, సాహిత్య నేత్రం పత్రిక సంపాదకులుగా, ఆకాశవాణి కడప కేంద్రం ప్రయోక్తగా, సాహితీ వేత్తగా వ్యాఖ్యాతగా బహుముఖ పాత్రలు పోషించారని ప్రశంసించారు.శశిశ్రీ తన ఆహ్వానం మేరకు పలుమార్లు బద్వేలులో నిర్వహించిన సాహితీ సభలకు వచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లారెన్స్, జమీర్, శివ శంకరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి ఒక వరం

రైల్వేకోడూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి అనా రోగ్యంగా ఉన్నవారికి ఒక వరంలాంటిదని రైల్వేకో డూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయం లో ఐదుగురు బాధితులకు 15.70 లక్షలు చెక్కులను అందజేశారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రం ఎంతో ఆర్థిక వెసులుబాటులో ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనారోగ్య మనుషులకు సిఎం సహాయనిధిని అందజేయాలనే ఉద్ధేశ్యంతో ఈ అవకాశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అనారోగ్యంగా ఉన్న సందర్భంలో బాధితులకు అండగా ఉండేందుకు ఈ పథకాన్ని ఏర్పాటు చేశారని, ముఖ్యంగా ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు చక్కటి మార్గాన్ని ఎంచుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, పుల్లంపేట వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు హరికిష్ణారెడ్డి, గోపి, శ్రీరామ్‌వినోద్, రామకిష్ణ, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజుతో పాటు గునిశెట్టి రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిది నాగేంద్ర, వినోద్‌కన్నా, కొప్పల శంకరయ్య, రవూఫ్, రమణారెడ్డితో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ ప్రసాద్ వర్ధంతి

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 8ప్రభాతవార్త:

డాక్టర్ ఎస్.వి.వి. ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రసాద్ 15వ వర్ధంతి వేడుకలను ట్రస్ట్ ఛైర్మెన్ డాక్టర్ స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి గురువారం ఘనంగా నిర్వహించారు. ఓబుళాపురం సమీపంలోని వివేకానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి కొన్ని వైద్య సలహాలు ఇచ్చారు. అలాగే పోరుమామిళ్ళ పట్టణంలోని వేణుగోపాల స్వా మి గుడి ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదములను ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బండి వెంకట్, శెట్టెం ప్రతాప్, వసంత, శ్రీధర్, ప్రసాద్, మధు, నాగేంద్ర, మద్దిలేటి,

మండల కమిటీ ఏర్పాటు

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలో గురువారం ఎపి దళిత వేదిక ఆధ్వ ర్యంలో మండల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక వ్యవస్థాపకులు వంగిపురం రెడ్డెన్నవారి ఆదేశాల మేరకు కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం అభివృద్ధి కమిటీ ఏర్పాటులో భాగంగా మండల కమిటీల నియా మకం ప్రక్రియ ప్రారంభించారు. సమావేశంలో పాల్గొన్న దళిత వేదిక రాష్ట్ర సం క్షేమ కార్యదర్శి ఓద్దెహాగు యోహాన్ మాట్లాడుతూ దళిత వేదిక ఆధ్వర్యంలో ఎస్సీ నియోజకవర్గ అభివృద్ధి కమిటీలు ఏర్పాటుపై దళిత ప్రతినిధులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆప్ బలోపేతానికి ఏపీ ప్రజలు ముందుకు రావాలి

వేంపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపే తానికి ప్రజలు ముందుకు రావాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాయలసీమ కన్వీనరు సాజిద్‌హుసేన్, జిల్లా కోఆర్డినేటరు రహంతుల్లా, కోకన్వీనరు దాదాపీర్‌లు కోరారు. గుజరాత్ ఫలితాలలో ఆమ్ ఆద్మీ పార్టీని జాతీయ పార్టీగా ఆదరించినందుకు దేశ ప్రజలందరికీ వారు అభినందనలు తెలిపారు. భారతదేశ 8వ జాతీయ పార్టీగా ఆమ్ ఆద్మీ ఆవిర్భవించిందన్నారు. ఇందుకు సహకరించిన ప్రజలందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ, పంజాబ్ గోవా, గుజరాత్ ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీని ఆదరించారన్నారు. ఉచిత విద్య, వైద్యం, హెక్టారుకు రూ.50వేలు పంటనష్టం, సీపీఎస్ రద్దు, ఇతర ప్రధాన పథ కాలు అమలు అవడంతోనే అతి తక్కువ సమయంలో ఆప్‌ను ప్రజలు ఆదరించా న్నారు. ఈ సమావేశంలో వేంపల్లె ఆప్ సభ్యులు పీర్‌బాషా, సలీమ్, గౌస్, తది తరులు పాల్గొన్నారు.

పన్నుల ద్వారానే పంచాయతీల అభివృద్ధి

చిట్వేలి, డిసెంబరు 8

ప్రభాతవార్త

పన్నుల వసూలు ద్వారానే పంచాయతీలు అభివృద్ధి చెందు తాయని రాజంపేట డివిజనల్ పంచాయతి అధికారి నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చిట్వేలి ఎంపిడిఒ కార్యాలయ పంచాయతి కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. తాను మాట్లాడుతూ ప్రతి పంచాయతిలోనూ నూరు శాతం పన్నులు వసూలు చేయాలని తద్వారా పంచాయతికి కావాల్సిన అవసరాలు కొంతమేర సమకూరుతాయని అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం విధిగా ప్రతిరోజు చేపట్టాలని తెలిపారు. చిట్వేలిలోని చెత్త సేకరణ కేంద్రంను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పద్మభూషణ్‌రెడ్డి, ఇఒపిఆర్‌డి రమణ, పంచాయతి కార్యదర్శులు హాజరయ్యారు.

అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

చిన్నమండెం.డిసెంబర్ 08 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం గురు స్వాముల చంద్రల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బలిజపల్లి రామా లయంనుంచి ఆర్యవైశ్య బజారు వరకు పల్లకి లో స్వామివారిని అయ్యప్ప స్వాములు చర ణాల మధ్య ఘనంగా ఊరేగించారు. ఈ సం దర్భంగా మహిళలు పెద్ద ఎత్తున జో య్యగులును వెలగించి ప్రదర్శనగా వెళ్లారు. డీజే శబ్దాలు, విద్యుత్ వెలుగులతో బాణా సంచా పేళుళ్లతో గ్రామోత్సవం మార్మో గింది. స్వామియే శరణం అయ్యప్ప అంటూ ప్రజలు కొబ్బరికాయలు కొట్టి మొ క్కుకున్నారు. గ్రామోత్సవానికి ఎస్ఐ రమేష్‌బాబు బందోబస్తును నిర్వహించారు.

వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించండి

పులివెందుల రూరల్, డిసెంబరు 8, ప్రభాతవార్త :

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ బీటెక్ రవి అన్నారు. పులి వెందుల మండలంలోని అచ్చవెళ్లి గ్రామంలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలు పడుతున్న ఇబ్బందు లపై అభిప్రాయాలు తెలుసుకుని పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నంబర్ 9261292612కు మిస్డ్ కాల్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి మద్దూరు వెంకటరామిరెడ్డి, అచ్చవెళ్లి నాయకులు కాకర్ల ప్రతాప్‌రెడ్డి, లింగాల ప్ర సాద్‌రెడ్డి, లింగాల శ్రీనివాసులురెడ్డి, ఎద్దుల వివేకానందరెడ్డి, సిరిగిరెడ్డి రామ మునిరెడ్డి, చాగలమర్రి ప్రభాకర్, శనివారపు గంగన్న, పులివెందుల మండల ఇన్ ఛార్జి లక్ష్మీనారాయణ, సింహాద్రిపురం ఇన్‌ఛార్జి మారెడ్డి జోగిరెడ్డి, లింగాల ఇన్ ఛార్జి యమ్మనూరు విశ్వనాథరెడ్డి, జిల్లా కార్యదర్శి గడ్డం అమర్, సీనియర్ నాయ కులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, సింహాద్రిపురం మండల మాజీ ప్రభుత్వ హాస్పి టల్ ఛైర్మన్ పుష్పాల శ్రీధర్‌రెడ్డి, టీడీపీ యువ నాయకుడు మారెడ్డి రమణారెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమా ర్‌రెడ్డి, పులివెందుల పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు హరిష్‌యాదవ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాబోయె మూడురోజుల్లో బారీ వర్షాలు : తహసిల్దార్

రాజంపేట అర్బన్, డిసెంబర్8 ప్రభాతవార్త:

రాబోయె మూడు రోజుల్లో బారీ నుంచి అతి బారీ వర్షాలు పడే ఆవకాశం వుందని మండలంలోని లోతట్టు ప్రాంతల ప్రజలు ఆప్రమత్తంగా వుండాలని రాజంపేట తహసిల్దార్‌సుబ్రమణ్యంరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేక ్రరులతో మాట్లాడు తుఫాన్ ప్రభావం వల్ల మూడురోజుల్లో చాలా పెద్ద ఎత్తున వర్షపాతం నమెదువుతుందని, ప్రజలందరూ ఆప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామీ ణ ప్రాంతాల్లో రెవిన్యూ, పోలీసులు, మున్సిఫల్ యంత్రాంగలు ఆందరికి ఆం దుబాటులో ఉండి కంట్రోల్ రూంలను ఏర్పాటు చేశామన్నారు.ఎక్కడైనా ఆవాం చనీయ పరిస్థితులు నెలకోంటే వెంటనే ప్రభుత్వ యంత్రాంగానికి తెలియ జేయాలన్నారు. ప్రమాదకరమైన ప్రాంతాలు, చెరువులు,బావులు,కుంటలు నది ప్రవాహక ప్రాంతాలలో వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాచారంకోరకు 9959667588కు ఫోన్

ప్రొద్దుటూరులో ట్రాఫిక్‌పై అవగాహన

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 8

ప్రభాతవార్త :

స్థానిక వైఎంఆర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల నందు గురువారం ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. టూ టౌన్ ఎస్సై రెడ్డి సురేష్ రోజు జరిగే ప్రమాదాలు ఎలాంటి పొరపాట్ల వల్ల జరిగేది, ప్రమాదాలను నివారించేం దుకు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం నాగిరెడ్డి, ప్రిన్సిపల్ రహమతుల్లా విద్యార్థులను రహదారి జాగ్రత్తలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 8

ప్రభాతవార్త :

మార్గశిర పౌర్ణమి సందర్భంగా గురువారం స్థానిక పాత మార్కెట్‌లో వున్న లలితాదేవి, రతనాల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో విశేష అలంకరణ, అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఆలయ మూలవిరాట్టులకు నిర్వహించారు. కాగా సాయంత్రం మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు.

డిప్యూటీ సీఎంను సన్మానించిన మాసీమ బాబు

కడప ఏడురోడ్లు, డిసెంబరు 8, ప్రభాతవార్త:

స్థానిక 39వ డివిజన్‌లో గురువారం గడప గడపకు కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మాసీ బాబు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కమాల్‌బాషా, 31వ డివిజన్ కార్పొరేటర్ అజ్మతుల్లాఖాన్, మాజీ కార్పొరేటర్ మున్నా, బన్నా తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

ముద్దనూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని ఉప్పులూరు గ్రామానికి చెందిన రామిరెడ్డి (65) అనే రైతు, అప్పుల బాధతో, పురుగుల మందు తాగి బుధవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ముద్దనూరు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై చంద్రమోహన్ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామానికి చెందిన రామిరెడ్డికి నాలుగు ఎకరాల భూమి ఉండేది. అం దులో పంటలు సరిగా పండక అప్పులైనట్లు, ఆ అప్పుల కోసం భూమిని అమ్మి కొన్ని అప్పులను కట్టేశాడు.అనంతరం ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని, అందులో వంకాయ, మిరప, చిక్కుడు పంటలను వేసి, ఆ పంటల పెట్టుబడి కై 15 లక్షల రూపాయలు అప్పులు చేశాడు.ఆ పంటలు సరిగా రానందున, అప్పులు ఎక్కువగా ఉన్నందున, ఈ అప్పులను ఎలా తీర్చాలి ఇంతకంటే చావడం మేలని బాధపడే సమయంలో ఇంట్లోని వారు ధైర్యం చెప్పేవారని, ఈ పరిస్థితుల్లో బుధ వారం ఇంట్లో అందరూ పొలం పనులకు పోయినప్పుడు, రామిరెడ్డి ఊర్లోని వంక దగ్గరలో పొలాలకు వాడే పురుగుమందును తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు, రా మిరెడ్డి భార్య లక్ష్మి సుబ్బమ్మ, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముద్దనూరు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

మదనపల్లె డిఎస్పీగా కేశప్ప

మదనపల్లెక్రైం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

మదనపల్లె డిఎస్పీగా కె.కేశప్పను నియమిస్తూ గురువారం ఆడిషనల్ డిజి ఉత్తర్వులు జారీ చేశారు. మదనపల్లె డిఎస్పీగా రవిమనోహరాచారి నరసాపురంకు బదిలీ కావటంతో అన్నమయ్య జిల్లా (మదనపల్లె) ఎస్సీఎస్టీ సెల్ డిఎస్‌పిగా పనిచేస్తున్న కేశప్పను మదనపల్లె డిఎస్పీగా బదిలీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా మదనపల్లె ఎస్సీఎస్టీ సెల్‌లో పనిచేస్తూ పలు కేసులను పరిష్కరించిన కేశప్పను మదనపల్లె డిఎస్పీగా నియమించటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేశప్ప మాట్లాడుతూ మదనపల్లె డివిజనల్‌లో శాంతిభద్రతలు కాపాడటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

ఉక్కు పాదయాత్ర చేసి తీరుతాం : సీపీఐ

జమ్మలమడుగు, డిసెంబరు 8, ప్రభాతవ

తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి

ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో మూడు రోజులు పాటు తుఫాన్ ప్రభావంతో విస్తారంగా కురిసే వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తుఫాన్‌కు సంబంధించి సబ్‌కలెక్టరేట్‌కార్యాలయంలో కంట్రోల్ రూములను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వర్షం వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగిన కంట్రోల్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. గురువారం నుంచి శనివారం వరకు మూడు రోజులు కంట్రోల్ సెంటర్లలో అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. అదే విధంగా తహశీల్దార్లు, ఎంపిడిఓలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుఫాన్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

పౌరహక్కుల సభలను జయప్రదం చేయండి

రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రాంతి చైతన్య

మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

పౌరహక్కుల సంఘం ప్రారంభమై 50సంవత్సరాల్లో అడుగుపెట్టిన సందర్భంగా ఈనెల 24న గుంటూరులో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త, రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రాంతి చైతన్య తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాల్లో రాజ్యమేలుతున్న హింస తీవ్రంగా అమలు చేస్తున్న తరుణంలో ప్రజా ఉద్యమకారులపైన ముఖ్యంగా నక్సల్స్ ఉద్యమాలపైన ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగల్‌రావు ప్రభుత్వం అమలు చేసిన చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారన్నారు. అప్పటి ప్రభుత్వ చట్టాలను వ్యతిరేకిస్తూ పౌరహక్కుల సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభలను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వి.నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, సివి.రమణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్

మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో ఆశా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులను రెగ్యులర్ చేసిన విధంగానే ఆశా వర్కర్లనుకూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలన్నారు. గౌరవ వేతనం కాకుండా వారి పనిని బట్టి వేతనం ఇవ్వాలన్నారు. అదే విధంగా ఉద్యోగ భద్రత కల్పించి పదవీ విరమణ వయస్సు 62ఏళ్ళకు పెంచాలన్నారు. ఆశాలకు ఫేస్ అటెండెన్స్ అమలుచేసే విధానాన్ని తక్షణమే ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి, గౌరమ్మ, శోభ, ఇందిరమ్మ, క్రిష్ణవేణి, సంధ్య పాల్గొన్నారు.

తగ్గుతున్న టమోట ధరలు

ఆందోళనలో రైతులు

మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

టమోటా ధరలు గత వారం రోజులుగా తగ్గుముఖం పడుతుండడంతో టమోటా రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గురువారం మార్కెట్‌యార్డులో 10కిలోల బాక్స్ రెండవ రకం రూ.78నుంచి 88ల ధర పలికింది. దిగుబడి తక్కువుగా ఉన్నా ధరలు పెరగడం లేదంటూ రైతులు వాపోతున్నారు. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడం వల్ల ధరలు పెరగలేదని వ్యాపారస్తులు చెబుతున్నారు. మార్కెట్‌యార్డుకు 199మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చాయి. సాధారణంగా మార్కెట్‌కు 500నుంచి 600 మెట్రిక్ టన్నులు వచ్చేవి. అలాంటిది గతం వారం రోజులుగా టమోటాలు మార్కెట్‌కు తక్కువుగా వస్తున్నా ధరలు మాత్రం రోజు రోజుకు తగ్గుతున్నాయి. ప్రభుత్వం స్పందించి టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులుకోరుతున్నారు. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడ నుంచి తమిళనాడు, కేరళ, ఒడిస్సా, కర్నాటక, తెలంగాణ, రాష్ట్రాలతో పాటు ప్రధాన నగరాలకు ఎగుమతి అవుతాయి.

శ్రీక్రిష్ణ ఆలయంలో వైభవంగా గిరి ప్రదక్షణ

మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

పట్టణ శివార్లలోని అనపగుట్ట, శ్రీవారినగర్‌లోని గోవర్ధన్‌గిరిలో వెలసియున్న శ్రీక్రిష్ణ ఆలయంలో గురువారం సాయంత్రం పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగింది. గోవర్ధన గిరి శ్రీక్రిష్ణ ఆలయం నుంచి కీర్తనలతో అనపగుట్ట, అన్నమయ్య సర్కిల్, అమ్మచెరువుమిట్ట, అభయలక్ష్మీనరసింహాస్వామి గుడి ముందరగా గిరి ప్రదక్షణ నిర్వహించారు. భక్తులు సాంప్రదాయ దుస్తులు దరించి ప్రదక్షనలో పాల్గొన్నారు. భక్తులు సామూహిక హారతి గంటలు మోగిస్తూ ప్రదక్షణలో పాల్గొన్నారు.

ఇంటివద్దకే వైద్యసేవలు

రామసముద్రం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం పెద్ద కురవపల్లె గ్రామ పంచాయితీలో తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో ప్రజల ఇంటి వద్దకే వైద్యసేవలు 104చే సేవలు అందిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారని డాక్టర్ శ్వేతారెడ్డి, డాక్టర్ పద్మజలు తెలిపారు. ప్యామిటీ డాక్టర్ అన్న కార్యక్రమాల్లో భాగంగా వైద్యులే గ్రామాలకు వచ్చి రోగులకు చికిత్సలు ఉచితంగా మందులలు అందిచడం జరుగుతుందన్నారు. బిపి, షుగర్, గర్భిణీలను, బాలింతలను 104సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఎంఎల్‌హెచ్‌పి రెడ్డిలక్ష్మమ్మ, హెల్త్ అసిస్టెంట్ సురేంద్ర, ఆశ వర్కర్లు భానుప్రియ, గౌతమి, లక్ష్మిదేవి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు తిరుపతినాయుడుకు పితృవియోగం

రామసముద్రం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలరెడ్డి పల్లె గ్రామా నికి చెందిన సీరియర్ జర్నలిస్టు తిరుపతినాయుడు తండ్రి వెంకటరమణనాయుడు ఆకస్మికంగా గురువారం మృతి చెందాడు. ఈయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, ఆర్‌జె.వెంకటేష్, మధుబాబు, విజయమ్మ, మండల పార్టీ అధ్యక్షులు విజయ కుమార్‌గౌడు, ఆర్‌వి. శ్రీనివాసులుగౌడు, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, కోశాధికారి శీతప్ప, భాష, భాస్కర్, తులసీధర్‌నాయుడు, శివ,ప్రధానాపోద్యాయురాలు హేమలత, స్థానిక విలేకర్లు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జ్ఞానాంభిక విద్యార్థిప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్స్

మదనపల్లెక్రైం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

కర్నూల్‌లో ఇటీవల జరిగిన సౌత్‌జోన్ ఫుట్‌బాల్ చాంపియన్ పోటీల్లో మదనపల్లె శ్రీజ్ఞానాంబిక కళాశాల విద్యార్థి వి.పద్మశ్రీ విన్నర్‌గా నిలిచింది. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచి విన్నర్‌గా నిలిచింది. యూపిలోని ఆయోధ్య వద్ద నిర్వహించిన జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో జయపాల్‌రెడ్డి, హేమంత్‌కుమార్‌లు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, పీడది శరత్‌నాయక్, విద్యార్థులను అభినందించారు.

గుర్తు తెలియని మహిళ మృతి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

మదనపల్లె మండలం కొండామర్రిపల్లె వద్ద గుర్తు తెలియని మహిళ (55) మృతదేహం పడి ఉండడాన్ని గురువారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సిఐ సత్యనారాయణ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి స్థానికులను విచారించారు. మృతురాలు ఈ ప్రాంతవాసి కాదని విచారణలో తేలిందన్నారు. రోడ్డుపక్కన మృదేహం పడి ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హత్యచేసి ఇక్కడ పడవేశారా. లేక మహిళ ఆత్మహత్యకు పాల్పడిందా, లేదా అనారోగ్యంతో మృతి చెందిందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి ఆచూకి కోసం పలు గ్రామాల్లో విచారిస్తున్నట్లు సిఐ తెలిపారు. ఈమెకు సంబంధీకులెవరైనా ఉంటే తాలూకా పోలీస్‌స్టేషన్ వరకు రావాలని పోలీసులు తెలిపారు.

భవన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయండి

ఈఈ ధనుంజయరెడ్డి

భవన నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

భవన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసి అప్పగించాలని ఏపి మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు కార్పోరేషన్(ఏపిఎంఎస్‌ఎస్‌ఐడిసి) ఈఈ ధనంజయరెడ్డి, డిఈ కరీముల్లాలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి ఆవరణంలో జరుగుతున్న నూతన భవన నిర్మాణ పనులను గురువారం అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో డెక్, జీరియాట్రిక్,డ్రగ్ కంట్రోలర్ భవన నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగాపనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. త్వరగా పూర్తిచేసి అప్పగిస్తే సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. నిర్మాణ పనులు బాగా ఆలస్యం అవుతున్నాయని వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్‌కుసూచించారు. ఈకార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ఆంజనేయులు, ఆర్‌ఎంఓ దివాకర్, ఏపిఎంఎస్‌ఎస్ ఐడిసి సిబ్బంది, కాంట్రాక్టర్ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిసిల్లో చైతన్యం తెస్తా : అధ్యక్షులు గోపాల్

మదనపల్లెక్రైం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

ఏపి బిసి చైతన్య సమితి అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లె నియోజకవర్గ అధ్యక్షులుగా చింతపర్తి గోపాల్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర బిసి చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిసి.రమణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బిసి చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏపిలో బిసి చైతన్య సమితి తిరుగులేని శక్తిగా మారుతుందన్నారు. బిసిలందరికి ఒక తాటిపై నిలబెడుతానని తెలిపారు. తంబళ్ళపల్లె నియోజకవర్గ అధ్యక్షులు చింతపర్తి గోపాల్ మాట్లాడుతూ ఎంతో వెనుకబడిన నియోజకవర్గంలోని బిసిల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషిచేస్తానని తెలిపారు. తనను నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించినందుకు బిసి రమణ, వీరభద్రలకు కృతజ్ఞతలు తెలిపారు.

కాలిన గాయాలతో ఉన్న రెండో బిడ్డ కూడా మృతి

రామసముద్రం, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

కాలిన గాయాలతో ఉన్న రెండో బిడ్డ కూడా మృతి. గురువారం కర్నాటక రాష్ట్రం కోలార్ జిల్లా ముళబాగల్ పట్టణం సమీపంలో ఉన్న అంజనాద్రి బెట్ట పైన జ్యోతి అనే ఆమె ఇద్దరు ఆడపిల్లలుకు కిరోసిన్ పోసి నిప్పు పెట్టిన ఘటనలో ఒకబిడ్డ చని పోయిన రెండో బిడ్డ కూడా బెంగళూరు సిటి లోని విక్టోరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడచినట్లు ముళబాగళు పోలీసులు తెలిపారు. మృతి చెందిన అక్షయ ను పోస్టుమార్టం అనంతరం జ్యోతి తల్లిదండ్రులుకు అప్పజెప్పనున్నట్లు కర్నాటక పోలీసులు తెలిపి జ్యోతి, ప్రతాప్ పై కేసు నమోదు చేసి వివరాలు రాబడుతున్నట్లు తెలిపారు.

సమన్వయంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి

శిక్షణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపిపి

కురబలకోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీ పరిధిలో అభివృద్ధి ప్రణాళికలు అన్నిశాఖల అధికారులతో సమన్వయం చేసుకొని సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు 2023-24పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లుతో సమన్వయం చేసుకొని గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం పక్కా ప్రణాళికలను రూపొందించాలన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో వైస్ ఎంపిపి భూదేవి, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఎంఈఓ ద్వారకనాథ్, ఈఓపిఆర్‌డి అబ్దుల్‌షుకుర్,సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈనెల 15న మల్లయ్యకొండ అభివృద్ధి పనుల వేలం పాటలు

తంబళ్లపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త:

తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండలో ఈనెల 15న మహాశివరాత్రితో పాటు ఏడాది పాటు అభివృద్ధి పనుల ఎనిర్వహణ హక్కుపై బహిరంగ వేలం పాటలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ కె.ఆర్. మల్‌రెడ్డి, ఈవో మునిరాజా, కొండకిట్టాలు తెలిపారు. శివరాత్రి పర్వదినాన పూజా సామగ్రి అమ్ముకునే హక్కు తలనీలాలు, పాదరక్షలు, భద్రపరుచుట, వాహనాల పార్కింగ్, బహిరంగ వేలం పాటలో దక్కించుకున్న పాట దారుడు ఏడాది పాటు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గల పాటదారులు ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పాటు పదివేల రూపాయలు దరావతు చెల్లించాల్సి ఉంటుంది. పాట దక్కించుకున్న వెంటనే డబ్బు చెల్లించి రషీదు పొందాలని గతంలో బకాయి ఉన్న పాటదారులు అనర్హులని చెప్పారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో తెలిపారు.

వాలెంటీర్ల ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకోండి

మదనపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

మున్సిపాలిటి పరిధిలో ఖాళీగా ఉన్న వాలెంటీర్ల పోస్టులకు 14వ తేదిలోగా ధరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ప్రమీళ తెలిపారు. పట్టణంలోని రామిరెడ్డి లేఔట్‌లో 1, కురవంక వార్డులో 1 చొప్పున వాలెంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ రెండు పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత ఉండి ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఈనెల 21వ తేదిన నియామకపు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు.

ఇదేం కర్మ కార్యక్రమానికి గ్రామ సీమల్లో అపూర్వ స్పందన : రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామ సీమల్లో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత అధికమై రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం విజయవంతం అవుతున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఎర్రసానిపల్లె పంచాయతీలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిరుపేద, మధ్య తరగతి, రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి కృషి చేయకపోగా అధిక ధరలు, అందని సంక్షేమ ఫలాలు, నిరుద్యోగులకు ఉపాధి లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలు సమస్యలు పరిష్కారం కావాలంటే తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రిగా జి.శంకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజు, మండల కార్యదర్శి కృష్ణమూర్తి నాయుడు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, బేరీ శ్రీనివాసులు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, రామచంద్రారెడ్డి, సోమశేఖర్, రషీద్, మాజీ సర్పంచ్ సుధాకర్, ఆంజనేయులు, నారాయణ, ఆనంద్, రమణప్ప, వవీరభద్ర, ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడ వాడలా ముందస్తు క్రిస్మస్ సంబరాలు..

కడప వైద్య విభాగం, డిసెంబరు 8, ప్రభాతవార్త:

క్రీస్తు జయంతి ముందస్తు వేడుకలను వాడ వాడలా ప్రతి కుటుంబానికి బాల ఏసు దీవెనలు సమృద్ధిగా రావాలని ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ అబ్రహాం అన్నారు. క్రిస్మస్ క్యారేల్స్‌లో 2వ రోజు నిరంజన్‌నగర్‌లో శాంతి సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ నక్షత్రాన్ని ఆయన వెలిగించారు. అనంతరం బాల ఏసుతో కలిసి ఆ ప్రాంతంలోని క్రైస్తవ కుటుంబాలను సందర్శించి దీవించారు. 18వ తేదీన ఆరోగ్య మాత చర్చి నందు సెమీ క్రిస్మస్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమాత సీనియర్ గాయక బృందం, శాంతి సేవా సొసైటీ వ్యవస్తాపక అధ్యక్షులు మడగలం ప్రసాద్, మనోహర్, విజయ్, మోహన్, ప్రవీణ్, మేరీ సరోజమ్మ, క్రైస్తవులు పాల్గొన్నారు.

సమాజసేవ పురస్కార్ 2022కు ఎంపికయిన మల్లిఖార్జున



రాయచోటి.డిసెంబర్ 08 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జున సమాజసేవా పురస్కార్ 2022కు ఎంపికయ్యారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాలలో నిస్వార్థంగా సమాజానికి సేవ చేస్తున్న 144 స్వచ్ఛంద సంస్థలకు, వ్యక్తులకు పురస్కారాలు ప్రకటించిన ప్రపంచ మానవ హక్కుల సంఘం. ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 10న నెల్లూరులో జరిగే కార్యక్రమంలో అవార్డులు ప్రధానోత్సవం జరుగుతుంది. భారత కేంద్ర వ్యవహారాల మంత్రిత్వ శాఖ డిల్లీ ముఖ్య అధికారి శ్రీనివాస రెడ్డి ఐఎఫ్ఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్ సుబ్బారెడ్డి చేతులు మీదుగా అవార్డులు ప్రధానోత్సవం అంటుంది. తన సేవలు గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన సంస్థ ప్రతినిధులకు, సేవా కార్య క్రమాలలో తోడుగా ఉన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతి నిధులకు మల్లిఖార్జున కృతజ్ఞతలు తెలిపారు.

కళా ఉత్సవ్ జిల్లా స్థాయి పోటీలకు హై స్కూల్ విద్యార్థులు

గాలివీడు.డిసెంబర్ 08 ప్రభాతవార్త

డివిజన్ పరిధిలో జరిగిన కళా ఉత్సవ్ 2022 పోటీలలో గాలివీడు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డెన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.కుమార్‌నాయుడు (జానపదగేయం), కె.రెడ్డిబాబు (జానపదనృత్యం), కె.శ్రీహరి (తబల), ఆర్.జశ్వంత్ (త్రీడిఆర్ట్) విబాగాలలో విద్యార్థులు ఎంఎ కవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వీరు రాయచోటి కళాశాల నందు జరుగు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలియజేశారు.

ఘనంగా శ్రీదొనకొండ గంగా భవాని రథోత్సవం

గాలివీడు.డిసెంబర్ 08 ప్రభాతవార్త

మండలంలోని అరవీడు గ్రామం రెడ్డివారిపల్లి, కసిరెడ్డిగారిపల్లి గ్రామాల సరిహద్దుల్లో కుషావతి నదీతీరాన వెలసిన శ్రీదొనకొండ గంగా భవాని రథోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం వేదపండితుల నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో పౌరోహితుల బృందం నూతనంగా ఏర్పాటు చేసిన రథాన్ని శాస్త్రోక్తంగా హోమాలు, పూజలు నిర్వహించి రదోత్సవం నిర్వహించారు. అనంతరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

వికలాంగుల హక్కుల సాధనకై అహర్నిషలు కృషి

-రాష్ట్ర అధ్యక్షుడు రంగారెడ్డి

రాయచోటి.డిసెంబర్ 08 ప్రభాతవార్త

రాష్ట్రంలోని వికలాంగుల హక్కుల సాధనకు అహర్నిషలు కృషి చేస్తామని వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రంగారెడ్డి అన్నారు. రాయచోటి మార్కెట్ యార్డులో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం రాయచోటి నియోజకవర్గంలోని వికలాంగుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించి నాలుగు శాతం రిజర్వేషన్ పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. వికలాంగులకు విద్యా వైద్య రాజకీయ రంగంలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. సమావేశంలో డా.రెడ్డెన్న మాట్లాడుతూ వికలాంగుల సంక్షమానికి తమ వంతు సహాయ సహకారాలు అన్ని వేళలా ఉంటాయని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుతా ్వలు పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో శ్రీకృష్ణదేవరాయులు సిపిఐ ఏరియా కార్యదర్శి శ్రీనివాసులు, గ్రేస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షురాలు కాత్యాయని, సుజాతమ్మ ప్రసంగించారు.

గుజరాత్‌లోప్రభంజనం సృష్టించిన బిజెపి : రమేష్‌నాయుడు

రాజంపేట అర్బన్, డిసెంబర్8, ప్రభాతవార్త:

గుజరాత్ ఆసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిబిజెపి ప్రభంజనం సృష్టించిదనిరాజంపేట ఆసెంబ్లీ బిజెపి ఇన్‌చార్జి పోతుగుంట రమేష్‌నాయుడు తెలిపారు.గురవారం ఆసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రావదంతో బిజెపి గెలువడంతో రాజంపేట లో బిజెపి నాయకులు సంబరాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రదాని నరేంద్రమెదీగా రిసోంత రాష్ట్రంలో ఏడవ సారి ఆఖండ మేజారిటీ తో గత రికార్డులన్ని తిరగరాసి బారీ విజయం సాదించిదన్నారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి పక్ష పార్టీలు తీసుకోని ఉచితాలు పెట్టిన గుజరాత్ ఓటర్లు నమ్మలేదన్నారు. ప్రదాని పట్ల ఆ రాష్ట్ర ప్రజల ప్రేమ అభిమానం ఎప్పటికి మరువలేనిదని ఆన్నారు.కేంద్రంలో రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వైపు దుసుకు వెళుతాయన్నారు.దీనికి ఇది నిదర్శనం ఆన్నారు.ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు ఆదినారాయణ,నాగరాజు, సుభద్ర, ప్రబావతి, గాదెల శ్రీనివాసులు, హరిప్రసాద్,రెడ్డెయ్య, రేణుప్రసాద్‌రాజు,రవికుమార్, ఆరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేయండి

రామాపురం.డిసెంబర్ 08 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీ సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపిడివో హైదర్‌వలి అన్నారు. స్థానిక ఎంపిడివో సభా భవనంలో గురువారం సర ్పంచ్‌లకు ఎంపిటిసిలకు ఆయా శాఖలకు సంబందించిన అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించి ప్రణాళికలు ఈనెల 31లోపల సిద్ధం చేయాలిని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల పరిధిలో ఉన్న అవసరాలను గుర్తించి సర్పంచ్‌లు ఎంఎటిసిలు ఆధ్వర్యంలో నివేదికలు సిద్ధం చేయాలని అన్నారు. వ్యవసాయ రంగానికి ఉపాధి కూలీలకు పనులు కల్పించడం, మహిళా బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మానస వెంకటరమణ, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, సర్

మహిళల భద్రత-రక్షణపై అవగాహన కార్యక్రమం

కడప, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో,కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్, ప్రొటెక్షన్ విభాగం వారి ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యం.ఎన్. రాణి, జిల్లా ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్ ఎక్టెన్షన్ ఆఫీసర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు వివిధ రంగాలలో ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు, బాల్యవివాహాలు, పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు ,మొదలైన సమస్యల గురించి వివరిస్తూ ఆపదలో ఉన్నప్పుడు మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలను, సంరక్షణకు, భద్రతకు ఎవరిని సంప్రదించి ముందుకు వెళ్లాల్సి ఉంటుందో దాని గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, ఎన్ అశ్విని సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఉమెన్ చైల్డ్ ,వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కడప, పి.పర్వీన్ నాజ్ లీగల్ కౌన్సిలర్ వుమెన్ చైల్డ్ ,వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కడప, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం సమన్వయకర్త డాక్టర్ జి. రాధా , ఎస్ షర్మిల భాను, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

వేంపల్లె, డిసెంబరు 8, ప్రభాతవార్త :

ప్రతిభ చూపిన విద్యార్థితో కరస్పాండెంట్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అన్నారు. గురువారం కడపలోని వైఎస్ ఆర్ స్పోర్ట్స్ స్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వేంపల్లె లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థిని ఎం.అస్మా షాట్‌పుట్ విభాగంలో ప్రథమస్థానంలో నిలిచి ప్రతిభ చూపింది. ఈమె రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని అస్మాను పీఈటీ జనార్ధన్ సత్కరించి అభినందించారు. ప్రిన్సిపల్ ముబీనా, డైరెక్టరు డాక్టర్ అన్వర్ ఉల్ హక్, ఇన్‌ఛారి ఇక్బాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినిని అభినందించారు.

నరసాపురంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

కాశినాయన, డిసెంబరు 08

ప్రభాతవార్త :

మండలంలోని నరసాపురం సాంఘీక సంక్షేమ ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు విద్యార్థుల ఆరోగ్య కార్యక్రమం డా॥ వెంకట సందీప్, పల్మనాలజిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రక్త పరీక్షలు, గ్రూపింగ్, ఎత్తు, బరువు మొదలైన పరీక్షలు నిర్వహించి 116 మందికి పరీక్షలు నిర్వహించి ఐరన్, క్యాల్షియం మాత్రలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డన్లు బాలరాజు, హరికృష్ణ పర్యవేక్షణలో మండల రెవిన్యూ ఆఫీసర్ రామచంద్రుడు, ఆర్ఐ, ఇన్‌ఛార్జ్ ఎండివో, నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసులురెడ్డి, పబ్లిక్ హెల్త్ నర్స్ శారద, ఆరోగ్య పర్యవేక్షకులు నాగమణి, నరసాపురం గ్రామ సర్పంచ్ ఖాజావలి, వైద్య సిబ్బంది బీబి, హరిత, ఆశా కార్యకర్త చిన్న ఓబులమ్మ, హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఇంటి వద్దకే మెరుగైన వైద్యసేవలు

కేవి.పల్లె, డిసెంబరు 8 ప్రభాతవార్త:

జిల్లేళ్లమంద వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనకాలువ సచివాలయం పరిధిలోని ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రామ్ ద్వారా వద్దులకు , బీపీ,షుగర్, గర్భిణీలకు పాలిచ్చే తల్లులకు, ఇతర జబ్బులకు వైద్యపరీక్షలు నిర్వహించి సేవలు అందిస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పీ ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ రమణ, గీతకుమారి, ఏఎన్ఎం శశికళ, ఆశలు 104 సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భవతులకు భోజనాలు తయారుచేసి వడ్డించారు.

జడ్పీ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

వాల్మీకిపురం, డిసెంబరు 8

ప్రభాతవార్తః

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని అన్నమయ్య జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శేషగిరిబాబు అన్నారు. గురువారం మండలంలోని చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా బాలికలకు పంపిణీ చేసిన సాష్కిన్స్ మరియు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రల రిజిస్టర్లను పరిశీలించారు. అందరికి చక్కీలు అందుతున్నాయా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మందు ఇస్తున్న పౌష్టికాహారం తీసుకుని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు మానస, శ్రీవిద్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద రఫీ, ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి, సుధాకర్, పూర్ణమ్మ, రాజేశ్వరి, కలక్ష్మీపార్వతి, గుంటమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు,

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణముల నిర్ధారణ శిబిరం

పీలేరు, డిసెంబరు 8

ప్రభాతవార్తః

ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణంలో గురువారం సహిత విద్య మరియు పాఠశాల ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరములు నిర్ధారణ శిబిరం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు సీఐ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు, ఈసందర్భంగా సీఐ మాట్లాడు తూ పిల్లలకు అంగవైకల్యం ఉంటే అది శరీరంలో కేవలం ఒక భాగానికి మా త్రమే ఉంటుంది. శరీరానికి అంతా కాదని అన్నారు. వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి వారిలో ఉండే ప్రత్యేకమైన కళను ప్రోత్సహించాలని అన్నారు. అర్థోఫెడిక్ సర్జన్ డాక్టర్ ఓబయ్య మాట్లాడుతూ మేనరిక వివాహాలు చేసుకోకూడదని అలా చేసుకుంటే అంగవైకల్యంతో పిల్లలు పుడతారని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం నటరాజన్ మాట్లాడుతూ అంగవైకల్యంతో పుట్టిన వారిలో అవహేలన చేయరాదని వీలైతే వారికి సహాయం చేయాలని హితవు పలికారు. అంగవైకల్యంతో పుట్టిన వారిని అవహేళన చేయకుండా ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా వారిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. మూడు నెలలు తరువాత ప్రత్యేక అవసరాల పిల్లలకు వారికి తగిన ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుంది. పైశిబిరంలో తమ ప్రత్యేక పిల్లలతో పీలేరు నియోజకవర్గంలోని వాల్మీకిపురం, కలకడ, కేవి.పల్లె, పీలేరు, కలికిరి, గుర్రంకొండ మండలాలనుంచి వందలాదిమంది తల్లి దండ్రులు హాజరైయ్యారు. ఈకార్యక్రమంలో ఫిజియోథెరఫిస్టు డాక్టర్ ఎం.సుజాత, కుసుమకుమారి, శ్రీవిద్య, త్రిలోక్య, భవిత పాఠశాల సుబ్రమణ్యం, ధరణిజ, లక్ష్మీనేతాజి, ఉమాపతిరెడ్డి, ప్రసాద్ , మురళీధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్‌ను సొంతం చేసుకున్న బిజేఎస్ఆర్ కళాశాల విద్యార్థులు

విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం శివశంకర్ రెడ్డి

బద్వేలు అర్బన్, డిసెంబరు 08

టోర్నమెంట్‌లో సీఎం కప్‌ను సొంతం చేసుకున్న బిజేఎస్ఆర్ కళాశాల విద్యార్థులు.

ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా బద్వేలు పట్టణం నందు సీఎం కప్ వైఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో పలు కళాశాలల విద్యార్థులు పోటాపోటీగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫైనల్‌గా నిలిచిన పాలిటెక్నిక్ కళాశాల క్రికెట్ టీంపై బిజేఎస్ఆర్ కళాశాల టీమ్ విద్యార్థులు సీఎం కప్‌ను సొంతం చేసుకున్నారు. బిజేఎస్ఆర్ కళాశాల విద్యార్థులు బౌలింగ్, ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచారని, చదువులోనే కాకుండా క్రీడలలో కూడా ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొని తమ సత్తా చాటిన బిజేఎస్ఆర్ కళాశాల విద్యార్థులను కళాశాల యాజమాన్యం బైసాని శివ శంకర్ రెడ్డి, రాయుడు, సుబ్బరాయుడుతో పాటు కళాశాల అధ్యాపకులు అక్కడికి చేరుకొని విద్యార్థులను వారు అభినందించారు. అలాగే చదువుతో పాటు క్రీడలలో కూడా అన్ని విధాలుగా ముందుకు రావాలని కళాశాల యాజమాన్యం విద్యార్థులకు తెలియజేశారు.

ఇదేం ఖర్మ- మన రాష్ట్రానికి

వాల్మీకిపురం, డిసెంబరు 8

ప్రభాతవార్తః

రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వల్లిగట్ల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డిలు అన్నారు. గురువారం పట్టరణంలోని కొత్తపేట వీధి, బండ్ల మఖాన్ వీధి తదితర ప్రాంతల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెదేపా ఆధ్వర యలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంచి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అవగాహన కల్పించారు. ఈమూడున్నర ఏళ్లలో రూ.5లక్షలు కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. అభివద్ధి పట్ల ఈప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అమరావతి రాజధాని అన్న జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం మూడు రాజధానులు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు చంద్రమౌళి, డిష బ్రదర్స్, మురళి, రామకష్ణ, అనీఫ్, అలీ, జాఫర్, సయ్యద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మానవతా ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

చిట్వేలి, డిసెంబరు 8 ప్రభాతవార్త

చిట్వేలి మానవతా సేవా సంస్థ డైరెక్టర్ బోర్డుమెంబరు పెమ్మసాని పురుషోత్తం తండ్రి నాగరాజు 8వ వర్ధంతి సందర్భంగా భార్య చెంగమ్మ, కుమారులు పృథ్వి, పురుషోత్తంలు దుప్పట్లు, బ్రెడ్‌ను అనాథలకు, యాచకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురేంద్రారెడ్డి, అధ్యక్షులు మునిరావు, కార్యదర్శి సాయిరాం, సంయుక్త కార్యదర్శి కోటేశ్వరనాయుడు, హరిప్రసాద్, రెడ్డయ్యనాయుడు, మణి, డీలర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కుతో రైతులకు అధిక ప్రయోజనాలు

దువ్వూరు, డిసెంబరు 8,

ప్రభాతవార్త:

భూ హక్కు పత్రంతో రైతులకు శాశ్వత ప్రయోజనాలుంటాయని, భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా పారదర్శక విధానంతో భూ హక్కు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం కింద రైతులకు భూ హక్కు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోగ్రామాల్లో ఎన్నో రకాల భూ సమస్యలు వచ్చేవని, వాటికి పరిష్కార మార్గంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని వంద సంవత్సరాల తరువాత చేపట్టారన్నారు. భూ యజమానులకు భూ హక్కు పత్రాలు అందజేస్తారని తెలిపారు. రాష్ట్రంలో 1.07 కోట్లు రైతన్నలకు వారి ఆధీనంలోని 2.47 కోట్ల సర్వే నెంబర్లలోని 3.34 కోట్ల ఎకరాల భూమిని సర్వే చేయడానికి ఖర్చుకు వెనకాడకుండా సుమారు రూ.వెయ్యి కోట్ల బడ్జెట్‌తో ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ రమాకుమారి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, మండల స్థాయి అధికారులు, ప్రజజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మాండూస్‌తో పొంచి ఉన్న విపత్తు...

తహశిల్దారు మురళీకృష్ణ

చిట్వేలి, డిసెంబరు 8 ప్రభాతవార్త

మాండూస్ తుఫాను ప్రభావంతో విపత్తు పొంచి ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చిట్వేలి మండల రెవెన్యూ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఎంపిడిఓ పద్మభూషణ్‌రెడ్డితో కలిసి స్థానిక పాత్రికేయులతో రెవెన్యూ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. తాను మాట్లాడుతూ వాతావరణశాఖ, జిల్లా కలెక్టర్‌ల ద్వారా అందిన సమాచారం మేరకు మాండూస్ తుఫాను వల్ల డిసెంబరు 9 నుంచి 11వ తేది వరకు మూడు రోజులు పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల ప్రజలకు ఎలాంటి అవసరం కావాలన్నా 7674950721, 9701678023, 9848845078 కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సత్వరమే సహాయం పొందవచ్చు అని తెలిపారు.

సౌమ్యనాథసేవా ట్రస్టుకు విరాళం

నందలూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త

సౌమ్యనాథస్వామి సేవాట్రస్టు అన్నదాన భవనంలో నందలూరు గ్రామవాసులు గండికోట సుబ్బరాయుడు, రాజేశ్వరిల దంపతులు విలువైన మండపం, స్వామివారి చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. సేవాట్రస్టు కోశాధికారి చక్రాల రామసుబ్బన్న ప్రత్యేక పూజలు నిర్వహించి గండికోట సుబ్బరాయుడు దంపతులకు శాలువా, పూలమాలతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సేవాట్రస్టు అన్నదాన భవనానికి వస్తున్న విరాళాలు భక్తులకు సౌకర్యవంతమైన సేవ చేసేందుకు వీలు కులుగుతుందని ఆయన అన్నారు.

గ్రామ పంచాయతిల అభివృద్ధిపై సమావేశం

నందలూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభాభవనం నందు గురువారం పంచాయతిల అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష సమావేశాన్ని ఎంపిడిఒ సౌభాగ్యమ్మ నిర్వహించారు. ఈ సమావేశం నందు ఉదయం టంగుటూరు, పొత్తపి, మదనమోహనపురం గ్రామ పంచాయతిలకు, మధ్యాహ్నం ఆడపూరు, టివిపురం, నూనికేనిపల్లె గ్రామ పంచాయతిల సిబ్బంది, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు. అనంతరం కడపలో గ్రామ పంచాయతిలో 2 రోజులు ట్రైనింగ్ పొందిన పొత్తపి గ్రామ పంచాయతికి చెందిన డిజిటల్ అసిస్టెంట్ హరిక్రిష్ణ, పంచాయతి సెక్రటరి హనీఫ్, మండల టైపిస్టు అర్జున్‌కుమార్‌లు ఈ కార్యక్రమం ఉద్దేశించి క్లుప్తంగా తోటి ఉద్యోగులకు తెలియజేశారు. ఎంపిడిఒ సౌభాగ్యమ్మ మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు అని నాడు మహాత్మాగాంధీ అన్నారు. దానికి నిదర్శనంగా నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిలో గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తేనే మండలాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

రైతులకు భూ హక్కు పత్రాలను అందజేసిన కమలాపురం ఎమ్మెల్యే

కమలాపురం, డిసెంబరు 8,

ప్రభాతవార్త:

మండలంలోని గంగవరం, పందిళ్లపల్లెలో గురువారం వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం కార్యక్రమానికి కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు భూ హక్కు పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల స్థాయి నాయకులు, అధికారులు, రైతులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

బద్వేలు అర్బన్, డిసెంబరు 08 ప్రభాతవార్త :

పట్టణ పరిధిలోని గుంతపల్లెలో గల అంజలి రెస్టారెంట్ ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా వైఎస్సార్ క్రికెంట్ టోర్నమెంట్ సీఎం కప్ క్రికెట్‌ను మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, పశ్చిమ కన్వీనర్ యద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొని రాణించాలని, క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని వారు పేర్కొన్నారు. క్రీడాకారులు ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా బద్వేలు ప్రాంతంలో గుంతపల్లెలో టోర్నమెంటు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడలలో పాల్గొని వైఎస్సార్ కప్ క్రికెట్ టోర్నమెంటులో విజయం సాధించి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఆర్గనైజింగ్ వైఎస్సార్ సీపీ యూత్ 29వ వార్డు కౌన్సిలర్ సెక్రటరి శివారెడ్డి, రామమోహన్, రాజారెడ్డి, బాల చంద్ర, పవన్ రెడ్డి, నారాయణతో పాటు ఇరు జట్లు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేసిన మాజీ జెడ్పీటిసి యర్రపురెడ్డి జయమ్మ

టి.సుండుపల్లి.డిసెంబర్ 08

ప్రభాతవార్త

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేయడం సంతోషదాయకమని మాజీ జెడ్పీటీసీ యర్రపురెడ్డి జయమ్మ తెలిపారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో గురువారం డా.సునీల్‌కుమార్, క్షయ నివారణ విభాగపు సూపర్‌వైజర్ నాగేశ్వర, ల్యాబ్ సూపర్‌వైజర్ గంగన్న, ల్యాబ్ టెక్నీషియన్ ఉత్తమరెడ్డిల ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి గ్రస్తులంతా కూడా ఆత్మవిశ్వాసంతో ఉండి పౌష్టికాహారాన్ని తీసుకుంటే పూర్తిగా క్షయ వ్యాధిని నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్ సిబ్బంది యర్రపురెడ్డి జయమ్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో చైర్మన్ రామక్రిష్ణరెడ్డి, సుండుపల్లి పంచాయతీ సెక్రటరీ సురేష్ బాబు, మాజీ ఎంపిటిసి రామిరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకస్మికంగా రైతు భరోసా కేంద్రాలు తనిఖీ

- వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి

బద్వేలు రూరల్, డిసెంబరు 08

ప్రభాతవార్త :

మండల పరిధిలోని రాజుపాళెం రైతు భరోసా కేంద్రాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు హాజరయ్యారా, లేదా అని రిజిష్టర్లు, కియోస్క్ మిషన్, ఫైబర్ నెట్ పని చేస్తుందా, లేదా అని ఆకస్మికంగా వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రైతు భరోసా కేంద్రాలలో రైతులకు పలు రకాల సలహాలు, సూచనలు అందజేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి రిజిష్టర్లు, కియోస్క్ మిషన్, ఫైబర్ నెట్ పని చేస్తున్నాయా, లేదా అని ఆరా తీశారు. రాబోవు రబీ పంట గురించి అప్రమత్తంగా ఉంటూ ఏ పంటకు ఎటువంటి ఎరువులు వేయాలి, ఎటువంటి పంటలు వేశారని గుర్తు పెట్టుకొని రబీ ఇ-క్రాప్ యాప్ ద్వారా రైతులకు పంట నమోదు చేసుకోవడం సులభంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు మారుతీ పాల్గొన్నారు.

వెలవెలబోయిన మండల సమావేశం

అట్లూరు, డిసెంబరు 08 ప్రభాతవార్త :

మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి అధ్యక్షతన గురువారం మండల సమావేశం నిర్వహించడం జరిగింది. మండల అధికారులు ఎటువంటి అభివృద్ధి పనులపై గానీ, మండలంలో ఎన్నికైన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు మండలంలో ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నా గ్రామాలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, వైద్యం, వ్యవసాయం, హౌసింగ్ తదితర ఎన్నో రకాల సమస్యలు తిష్టవేసినప్పటికీ ఒక్క సర్పంచ్ మినహా మండలంలోని 12 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు సమావేశానికి హాజరుకాక పోవడం, ఇద్దరు మండల ఉపాధ్యక్షులు ఉండగా ఏ ఒక్కరూ రాకపోవడం, జడ్పీటీసి, సింగల్‌విండో, ఇతర ప్రోటోకాల్ నాయకులు గైర్హాజరు కావడంతో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు నామమాత్రంగా హాజరై ఎంపీడీవో మండల స్థాయిలో అధికారులు, సిబ్బందిపైన పట్టు కోల్పోవడంతో తూతూ మంత్రంగా మండల సమావేశం జరిగింది. మండల సమావేశం జరిగిన తీరు ఇటు ప్రజా ప్రతినిధులు, హాజరైన అధికారులలో సమావేశంపై చులకన భావన ఏర్పడినట్లు స్పష్టంగా కనపడుతుంది. సచివాలయానికి ఇద్దరు సెక్రటరీలు ఉన్నా 7 సచివాలయాల నుండి ముగ్గురు మాత్రమే హాజరుకావడం గమనార్హం. ఈ సమావేశంలో మండల అధికారులు, ఎంపీడీవో సుజాత, తహసీల్దారు శ్రీవాణి, వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎంఈవో విలియం రాజు, వైద్యాధికారి, వెలుగు ఏపిఎం సురేష్ బాబు, ఏపివో గంగాధర్, కొండూరు ఎంపీటీసీ లక్ష్మీదేవి, కుంభగిరి ఎంపీటీసీ చిన్న గంగయ్య, కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ బాష, కొండూరు సర్పంచ్ సుధ, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు ఏఆర్ఐలకు ఏఆర్‌డీఎస్పీలుగా పదోన్నతులు, బదిలీ..

కడప క్రైం, డిసెంబరు 8, ప్రభాతవార్త:

రాష్ట్రంలో 22 మంది రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌లుగా పని చేస్తున్న వారికి ఏఆర్ డీఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి వివిధ జిల్లాల్లోని ఏఆర్ విభాగాలలో డీఎస్పీలుగా స్థానాలను కేటాయించారు. వీరు ఆయా స్థానాల్లో విదుల్లో చేరనున్నారు. కడపలోని ఏఆర్ విభాగంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లుగా పని చేస్తున్న ముగ్గురికి ఈ అవకాశం లభించింది. పి.మహబూబ్ బాషాను అన్నమయ్య జిల్లా ఏఆర్ డీఎస్పీగా నియమించారు. విప్పిచెర్ల శ్రీనివాసులను అనంతపురం జిల్లా ఏఆర్ డీఎస్పీగా బదిలీ చేశారు. కేబీఎస్ జార్జ్‌ను విజయవాడలోని ఎస్ఎస్‌జీ విభాగంలో డీఎస్పీగా నియమించారు.

ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ..

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 8, ప్రభాతవార్త:

జేఎన్‌టీయూ అనంతపురం వారు బీటెక్ 2వ సెమిస్టర్ వారికి నిర్వహించిన పరీక్ష ఫలితాలలో సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజీ సివిల్ విభాగానికి చెందిన శిల్ప 92%, మహ్మద్ 88%, భరత్ 87%, ఈఈఈ విభాగంలో ఫిర్దోష్ 87.8%, జాహ్నవి 86.15%, రాజేష్ 85.52%, మెకానికల్‌లో ఎస్.మహ్మద్ అక్రమం 92.97